తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
12 జనవరి 2026
పేజీలు : 04





## శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం వైభోగం

**తలకొండపల్లి జనవరి11(జనంసాక్షి):** వెల్జాల్ వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది.నవ వైకుంఠాన్ని తలపించేలా అద్భుత శిల్పాకల శోభితమై, ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల పర్వంలో వైష్ణవ పాంచరాత్రాగామ శాస్త్రానుసారం నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్త జనం భక్తి పరవశంతో పులకించారు.ఆకాశమంత పందిరి..భూదేవి అంత పీట వేసి..మామిడి తోరణాలు.. మేళతాళాలు..ఏకశికర వాసుడు,అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు పాంచ నరసింహుడు వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం కనుల పండవగా జరిగింది. కరతాళ ధ్వనుల మధ్య ముల్లోకాది దేవతలు చూస్తుండగా నరసింహస్వామి వారు లక్ష్మీఅమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు.స్వర్ణ కర్పూర కాంతుల నడుమ వెల్జాల్ వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవ వేడుక అంబరాన్ని తాకింది.స్వామివారు కళ్యాణాన్ని భక్తులు తిలకించి తరించారు.

# సర్టిఫికెట్‌కో రేటు..
# మురళీ రూటే సపరేటు..!

- అంగడి వస్తువుల్లా అమ్ముడుపోతున్న జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు
- రేటు కుదిరితే చాలు ఏ పత్రమైనా అరచేతిలో పెట్టేస్తాడు
- అక్రమ మార్గంలో భారీ ఆస్తులను పోగేసుకున్న వైనం
- గతంలో క్రిమినల్ కేసులు నమోదైనప్పటికి మారని మురళీ తీరు








**మేడ్చల్ (జనంసాక్షి) :** మేడ్చల్ పట్టణానికి చెందిన మురళీ అక్రమ పత్రాల తయారీ దందాలో ఆరితేరి పలువురిని ఇబ్బంది పెడుతున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నకిలీ ప్రభుత్వ దస్తావేజులను అందినకాడికి దండుకుంటూ అంగట్లో సరుకుల్లా అమ్మేస్తున్నాడు. ఈ దొంగ పత్రాల వల్ల నిజమైన బాధితులు అనేక రకాల ఇబ్బందులు పడుతూ న్యాయస్థానం వరకు వెళ్లి తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సి రావడం చాలా ఇబ్బందికరంగా ఉందని బాధితులు ఆరోపిస్తున్నారు. కొన్నిసార్లు బాధితులు తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోలేక ఆర్థిక ఇబ్బందులతో చేసేదేమీ లేక మిన్నకుంటున్నారు. దీంతో మురళీ అతి తక్కువ కాలంలో అక్రమ పత్రాల తయారీతో కోట్ల రూపాయలకు అందాలమెక్కాడు. రుచి మరిగిన మురళీ రెట్టింపు ధైర్యంతో అక్రమ పత్రాలను అంగట్లో సరుకుల్లా అమ్మేస్తున్నాడు. దీంతో ఇతని బాధితులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు సమగ్రమైన విచారణ చేపట్టి తగు చర్యలు గైకొనాలని కోరుతున్నారు.

**మురళీపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి :**

మురళీ దొంగ పత్రాల తయారీలో ఆరితేరి ఈ పత్రాల తయారీలో దూకుడుగా వ్యవహరిస్తుండడంతో ఇతని బాధితులు లబోదిబోమంటున్నారు. గతంలో అక్రమ పత్రాల తయారీలో పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ తన తీరును మార్చుకోకుండా యదేచ్ఛగా అక్రమ మార్గంలో అక్రమ పత్రాల తయారీలో మరింత దూకుడు పెంచడంతో అధికారులు ఇతనిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని బాధితులు కోరుతున్నారు. అంతేకాకుండా ఇతనిపై సమగ్రమైన పోలీస్ దర్యాప్తు జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు గైకొనాలని కోరుతున్నారు.

**మురళీ అక్రమాలకు నిదర్శనం ఈ ఉదాంతం :**

ఈ మధ్యకాలంలో మేడ్చల్ పట్టణంలోని మురళీ సోదరి అయిన ఇంటిపై టవర్ నిర్మాణానికి ఏర్పాటు చేయగా స్థానికుడు అయిన భానుచందర్ సంబంధిత యంత్రాంగానికి అసలే అక్రమ నిర్మాణం ఆపై టవర్ ఏర్పాటు చేయరాదని సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే రంగంలోకి దిగిన మురళీ తన దొంగ పత్రాల తయారీలో తన నైపుణ్యత చూపుతూ అక్రమ నిర్మాణ పత్రాలను తయారుచేసి సంబంధిత కార్యాలయంలోనే చూపడం కొసమెరుపు. ఇది ఇలా ఉండగా మేడ్చల్ పట్టణం గతంలో గ్రామపంచాయతీ ఉన్న సమయంలో అనుమతి తీసుకున్నట్లు పత్రాలు చూపగా అప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మేడ్చల్ గ్రామపంచాయతీని కాస్త మున్సిపల్ కార్యాలయంగా మారుస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ తరుణంలో బాధితులు చేసేదేమీ లేక రాష్ట్ర హైకోర్టు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

సోగ్గాడు...
ఈ నర్సింహారావు..!

# అడ్డగోలుగా అక్రమ చిట్టీల వ్యాపారం

**బలవంతపు మిత్తిల వసూళ్లు**

- ఏకరువు పెడుతున్న బాధితులు
- కేంద్ర ప్రభుత్వం నిషేధించిన అడ్డగోలు మిత్తిల దందా
- మహిళలను ఇబ్బంది పెడుతున్న నరసింహారావు

**మేడ్చల్ (జనంసాక్షి) :** సోగ్గాడు ఈ నర్సింహారావు అనే పేరు సినిమా కథ అనుకుంటే పప్పులో కాలేసినట్లే..! నర్సింహా రావు మేడ్చల్ పట్టణంలో స్థానికంగా ఉంటూ చిట్టీల వ్యాపారం, ఫైనాన్స్ దందాను కొనసాగిస్తూ ఇష్టరీతిన అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని మేడ్చల్ పట్టణంలోని పలువురు నర్సింహా రావు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ వ్యాపారం అనుమతులు లేకుండా నడపరాదని కొన్ని చట్టాలను తెచ్చినప్పటికీ అవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తూ అందినకాడికి దండుకుంటున్నాడు ఈ నర్సింహా రావు. ఇతను లక్షల రూపాయల చిట్టీలు, లక్ష రూపాయలను మిత్తిలకు ఇస్తు అక్రమదందాను కొనసాగిస్తున్నాడని కొంతమంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చిట్టీలు కానీ డబ్బులను మిత్తిలకు ఇవ్వడం చట్టపరమైన అనుమతులు ఉంటే తప్ప ఈ వ్యాపారం చేయకూడదు. అయినప్పటికీ నరసింహారావు కోట్ల రూపాయల చిట్టీలను నిర్వహిస్తూ బాధితులకు మిత్తిల రూపంలో సొమ్మును అప్పజెప్పుతూ రికవరీ సమయంలో వారి కొంపలను ముంచి మరీ డబ్బులు వసూలు చేస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో సాధారణ ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ అవసరమైన చోట అప్పులు తీసుకొని తిరిగి చెల్లించే క్రమంలో రుణ దాతలు విధించే మిత్తిలను కట్టలేకపోతున్నారని అనేక ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఇదే అంశంపై నూతన చట్టాలను తీసుకువచ్చి ఎలాంటి అనుమతులు లేకుండా సొమ్మును మిత్తిలకు ఇవ్వకూడదని అలాగే చట్టపరమైన అనుమతులు లేకుండా నిర్వహించరాదని చట్టాలను రూపొందించింది. అయినప్పటికీ నర్సింహా రావు ఇవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తూ అందినకాడికి దండుకుని సోగ్గాడు ఇలా ఫోజులు కొడుతున్నాడని పట్టణ ప్రజలు వాపోతున్నారు. నర్సింహా రావు సొమ్ము రికవరీ సమయంలో కొంతమంది ఆడవాళ్ళ పట్ల సైతం అసభ్యంగా ప్రవర్తించినట్లు నిర్భాగ్యులైన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అతనిపై ఫిర్యాదు చేయాలంటే డబ్బులు చెల్లించేది ఉంది కాబట్టి ఫిర్యాదు చేస్తే తమ పరువు మరింత దిగజారుతుందని ఉద్దేశంతో ఫిర్యాదులు చేయకుండా మిన్నకుండిపోతున్నారు. ఇలా నర్సింహారావు చేస్తున్న ఆగడాలకు అంతే లేకుండపోవడంతో రోజురోజుకూ అతని బాధితులు పెరుగుతున్నారే తప్ప తగ్గడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## మణికొండ రెడ్డి ఫౌండేషన్ క్యాలెండర్-2026 ఘన ఆవిష్కరణ



**రాజేంద్రనగర్,జనవరి11(జనంసాక్షి):** మణికొండ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యం లో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం పంచవటి కాలనీలోని కమిటీ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉపేంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల్ రెడ్డి, సినీ నటుడు శివారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు తదితరు లు హాజరయ్యారు. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా కొనసాగుతున్న తమ కార్యక్రమాలకు సభ్యులు, స్పాన్సర్ల సహ కారం ఎంతో ప్రోత్సాహాన్నిస్తోందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

- కేశంపేట ఎస్సై రాజ్ కుమార్
- లే మామిడి గ్రామంలో గోగు బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్



**కేశంపేట, జనవరి 11 (జనంసాక్షి) :** యువత తాము ఎంచుకున్న క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని కేశంపేట ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో గోగు బ్రదర్స్ గోగు వెంకట్ నారాయణరెడ్డి , గోగు శశివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా లే మామిడి ప్రీమియర్ లీగ్ సీజన్ -9 క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. ఎస్సై రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడారు. యువత చదువుతోపాటు క్రీడల పై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి క్రీడా కారుడు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. ఓడిన క్రీడాకారుడు పట్టుదలతో శ్రమిస్తే గెలుపు సొంతమవుతుందన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా మంచి మార్గాన్ని ఎంచుకుంటే తమ లక్ష్యాలను సాధించుకుంటారని ఎస్సై అన్నారు. మాజీ సర్పంచ్ గోగు శశివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడలతో శరీరం దారుఢ్యంగా మారడంతో మానసిక వికాసం కలుగుతుందన్నారు. గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సులోచన శ్రీనివాస్, ఉప సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## దేవుని గుడి తండా ప్రగతికి కృషి

### సర్పంచ్ సుజాత హనుమంతు నాయక్



**కేశంపేట, జనవరి 11 (జనంసాక్షి) :** దేవుని గుడి తండా గ్రామపంచాయతీ ప్రగతి కోసం గ్రామ పాలకవర్గంతో కలిసి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ వి.సుజాత హనుమంతు నాయక్ అన్నారు. గ్రామంలో రాత్రి వేళలో ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. దేవుని గుడి తండా నుండి రాగ్య తండాకు వెళ్లే ప్రధాన రహ దారిపై ఏర్పడిన గుంతలను పూడ్చి వేయించి తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. తండాలో మౌలిక సదుపా యాలను కల్పించి మండలంలోని గ్రామంగా రూపుదిద్దుతానని సర్పంచ్ అన్నారు.

## వడ్డే ఓబన్న గొప్ప స్వాతంత్ర సమరయోధుడు

### కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ జనవరి 11 (జనంసాక్షి):** వడ్డే ఓబన్న గొప్ప స్వాతంత్ర సమర యోధుడని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఆదివారం ఓబన్న జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ లో నిర్వహించిన జయంతి వేడుకలకు సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. సిపాయి తిరుగుబాటుకు ముందు వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గెరిల్లా తరహా ఉద్యమాలు నిర్వహించి బ్రిటిష్ సైనికులకు సవాలు విసిరారని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు రేపన్ గిరిబాబు, ఎర్ర లక్ష్మయ్య, వెంకటేష్, హనుమయ్య, సిద్ధయ్య, దుర్గయ్య, యాదగిరి, తిమ్మయ్య, దుర్గయ్య, భీమయ్య, పాల్గొన్నారు.

## ముచింతల్‌లో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు



**రాజేంద్రనగర్, జనవరి 11 (జనంసాక్షి):** సంక్రాంతి పండుగ తెలుగు సం స్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ఆదివారం శంషాబాద్ మండలం లోని ముచింతల్ స్వర్ణభారతి ట్రస్ట్ ఆడిటోరియంలో నిర్వహించిన సంక్రాం తి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ గరి కపాటి నరసింహారావు, సినీ నటుడు డా.బ్రహ్మానందం, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్ర రావు, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, రాజ్య సభ సభ్యుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెం కయ్య నాయుడు సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించగా, అనం తరం ఎమ్మె ల్యే ప్రకాష్ గౌడ్‌ను సత్కరించారు. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించడం ఆనందంగా తెలుగు ప్రజలు ఈ పండుగను ఉత్సాహంగా జరుపుకుంటారని తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత



**కేశంపేట, జనవరి 11 (జనంసాక్షి):** మండల పరిధిలోని భోదునంపల్లి గ్రామానికి చెందిన చాకలి తులసమ్మ మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని సర్పంచ్ ఏదిరే నాగేశ్వర్ తో పాటు గ్రామ నాయకులు పరామర్శించారు. మాజీ జెడ్పీటీసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి 5 వేల, సర్పంచ్ నాగేశ్వర్ 2 వేల, వార్డ్ సభ్యులు బీరప్ప ఒక వెయ్యి రూపాయల ఆర్థిక సాయాన్ని మృతు రాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ, నరేందర్, కృష్ణయ్య, బాలరాజ్, అశోక్, వెంకటయ్య, యాదయ్య, మల్లయ్య , రాములు, మల్లేష్, రాములు, భాస్కర్, మల్లయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలి

### మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**కేశంపేట, జనవరి 11 (జనంసాక్షి) :** క్రీడల్లో క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో మెలగాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వేముల నర్వ గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ ఎమ్మెల్యే ప్రతా ప్ రెడ్డి ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి సందడి చేశారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. యువ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. యువత విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించడం ద్వారా ప్రయోజనం ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత తాము ఎంచుకున్న క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ , గ్రామ సర్పంచ్ పల్లెమోని సువర్ణ నర్సింలు, ఉప సర్పంచ్ రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ మంజుల మల్లేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్పల్లి జనవరి 11 (జనంసాక్షి):** ఆదివారం మర్పల్లి మండల పరిధిలోని కల్కొడ గ్రామానికి చెందిన తాంబలి శివుడు ఆకస్మికంగా మరణించాడు. ఇట్టి విషయం బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపించాడు. పంపిన ఆర్థిక సహాయాన్ని కల్కొడా సర్పంచ్× సుంకి సూర్య కళ రాములు మాజీ సర్పంచ్ శిల శివ కుమార్× మరియు పార్టీ నాయకులు మృత్యుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమ లో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండీ యూనుస్, వెంకటేష్, జీ పి మెంబర్, ఎర్రగొల్ల శ్రీనివాస్, బి. బాలరాజ్, మైబు, గణపతి, మారుతి, సంజీవులు, ఆశయ్యా, శ్రీను, బస్వారాజ్, గుడు పాషా, శ్రీను, లాలూ, ముజ్జు, రాజు , సుధాకర్, నర్సింలు, రత్నం, చెక్క శ్రీను, బాలరాజు, సంతు, ఖాజా, షకీర్, రాము తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం

### నూతన కమిటీ ఎన్నిక



**యాచారం,జనవరి 11 (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని ధర్మన్న గూడ గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ నూతన కమిటీ గ్రామ సర్పంచ్ పండుగ పద్మావతి బాలరాజు అధ్యర్యంలో ఎన్నుకున్నారు. దేవాల య కమిటీ చైర్మన్గా పండుగ పద్మావతి బాలరాజ్, ప్రధాన కార్యదర్శిగా గౌర మల్లేష్, ట్రెజరర్ గా రామాచారి, వైస్ చైర్మన్ లుగా సత్తు ప్రదీప్ రెడ్డి, బొల్లంపల్లి వెంకటేష్, చీమల రవీందర్,జాయింట్ సెక్రెటరీలు గా పండుగ సదానంద్, గౌర నాగరాజు, పుప్పాల శాంతి కుమార్ ఇతర సభ్యులతో కూ డిన కమిటీ ని ఎన్నుకున్నారు.దేవాలయ అభివృద్దే లక్ష్యంగా ఈ కమిటీ పని చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో అంబరాన్ని తాకిన సంక్రాంతి ముగ్గుల పోటీలు

- ముగ్గులను సందర్శించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి





**బోడుప్పల్ జనవరి 11 (జనంసాక్షి) :** సంక్రాంతి పండుగను పురస్కరిం చుకు ని జిహెచ్ఎంసీ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడలో బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో నిర్వహిం చిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. రంగురంగుల ముగ్గులతో ప్రాంతం పండుగ వాతావరణంతో కళకళలా డింది. ఈ ముగ్గుల పోటీలను మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సందర్శించి పాల్గొన్న మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ... సంక్రాంతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లోని కళాత్మకతను ప్రోత్సహించడంతో పాటు, ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబం ధించిన అంశాలతో రూపొందించిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు.

- మొదటి బహుమతి ₹10,000 నగదు -- ఆనంత లక్ష్మీ, ప్రసన్న
- రెండవ బహుమతి ₹6,000 నగదు -- సంధ్య, సరిత
- మూడవ బహుమతి ₹3,000 నగదు -- జి. లక్ష్మీ, నిహారిక

ఈ బహుమతులను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి చేతులమీదుగా విజేతలు అందుకున్నారు. అలాగే 10 మందికి ₹1,000/- కన్సలేషన్ బహుమతులు, మరో 20 మందికి ITC సంస్థ ద్వారా ప్రత్యేక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇలాంటి అవకాశం కల్పించిన నాయకులకు, నిర్వాహకులకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాదవి, రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, అలాగే శ్యామల సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, శ్యామల శ్రీని వాస్, ఆంజనేయులు, బాలరాజు, జగన్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, మునుకు ంట్ల కిరణ్ గౌడ్, పాశం నరేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సతీష్ గౌడ్, అశోక్, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, బుల్లెట్ శంకర్, ఉపేందర్, వరికల శ్రీనివాస్, కిరణ్ నాయ క్, జిలాని పాషా, పింగళి జోగిరెడ్డి, అమర్ పటేల్ నాయకులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్- అత్తాపూర్ సర్కిళ్లను సైబరాబాద్‌లోనే విలీనం చేయాలి

ఎమ్మెల్యేకు జేఏసీ వినతి



**రాజేంద్రనగర్,జనవరి 11 (జనంసాక్షి):** రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లను హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపకుండా సైబరాబాద్ కార్పొరేషన్‌లోనే విలీ నం చేయాలని కోరుతూ రాజేంద్రనగర్ జేఏసీ ఆధ్వర్యంలో ధర్మారెడ్డి నేతృ త్వం లో అఖిలపక్ష నాయకులు, స్థానిక కార్పొరేటర్ అర్చన జయప్రకాష్‌లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజేంద్రనగర్ సర్కిల్‌ను చార్మి నార్ జోన్‌లో కలపడం వల్ల ప్రాంత రాజకీయ భవిష్యత్తు దెబ్బతింటుందని, ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడడంతో పాటు అస్తిత్వం కోల్పోయే ప్రమా దం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లను సైబరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఈ సమస్యపై ఇప్పటికే తనకు పలు వినతులు అందాయని, రాజేంద్రనగర్ ప్రాంతానికి భంగం వాటిల్లకుండా ప్రజల రాజకీయ భవిష్యత్తు, ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తన దేనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పుస్తకాల నర్సిం గ్ రావు, కె.నర్సింహా రెడ్డి, చలసాని విష్ణుమూర్తి, మైలార్ దేవ్ పల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేష్, సుభాష్ రెడ్డి, ముక్రం ఖాన్, చిన్న పాల్గొన్నారు.

## నేడు చేవెళ్ల నియోజకవర్గం మున్సిపాలిటిలలో రాష్ట్ర మంత్రుల పర్యాటన

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, జనవరి 11 (జనంసాక్షి):** చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని చేవెళ్ల, శంకర్పల్లి, మొయి నాబాద్ మున్సిపాలిటీల్లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందకు రాష్ట్ర మంత్రులు మంత్రులు ఐటిశాఖ మంత్రి, శ్రీధర్ బాబు, రోడ్డు భవనల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహలు ముఖ్యఅతిథులుగా హజరు కానున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ...చేవెళ్ల పట్టణ కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రూ.175 కోట్ల నిధులతో భూమి పూజ చేయనున్నారని చెప్పారు. చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీల్లో రూ.15 కోట్ల చొప్పున మొత్తం రూ. 45 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. శంషాబాద్ మండలం కవేలిగూడ నుంచి మొయినాబాద్ మండ లం చందానగర్ గ్రామం వరకు నూతనంగా రూ.35 కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమం మద్యహ్నం 12 గం.లకు ఉంటుందన్నారు. అలాగే చేవెళ్ల నియో జకవర్గంలోని చేవెళ్ల, షాబాద్, శంకర్పల్లి, మొయినాబాద్, నవాబ్ పెట్ తదితర మండలాల్లోని గ్రామాల్లో సర్పంచ్లుగా గెలిచిన మొత్తం 141 గ్రామాల సర్పంచ్లకు సన్మాన కార్యక్రమం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్లో మద్యాహ్నం 2 గంటలకు ఉంటుందన్నారు. అన్ని కార్యక్రమాలను ముగ్గురు మంత్రులతో కలిసి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. నియోజక వర్గంలోని పార్టీ నాయకులు, సర్పంచ్లు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## తపస్‌లో చేరిన తెలంగాణ పిఆర్‌టియు రంగారెడ్డి జిల్లా బాధ్యులు

**ఇబ్రహీంపట్నం, జనవరి 11(జనంసాక్షి):** తపస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒడ్నాల రాజ శేఖర్ మరియు తెల్కపల్లి పెంటయ్య సమక్షంలో తపస్ తాజా మాజీ అధ్యక్షులు కనుగంటి హనుమంతరావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు, పూజరి రమేశ, జిల్లా బాధ్యులు కాలే శ్రీశైలంల ఆధ్వర్యంలో తపస్ సంఘంలో చేరిన తెలంగాణ పిఆర్‌టీయు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజి రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, వివిధ మండలాల బాధ్యులు కరుణాకర్ రెడ్డి, పట్నం కృష్ణ, ఆదర్శ రావు, మేడ్చల్ జిల్లా బాధ్యులు అచ్చన మల్లేష్ . ఈ సందర్భంగా తపస్ లో నూతనంగా జాయిన్ అయినా బాధ్యులు బాధ్యులు సంఘ అభివృద్ధి కోసం విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు.




## వివిధ కుల సంఘాల నూతన క్యాలెండర్లను ఆవిష్కరించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ జనవరి 11 (జనంసాక్షి) :** నూతన సంవత్సరం సందర్భంగా పద్మశాలి, వీర శైవ లింగాయత్ కుల సంఘాల ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ ల ను ఆదివారం జగద్గిరి గుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణతో కలిసి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ కుల సంఘాలు వారి కులాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారిని ఆదుకో వాలని సూచించారు. కుల సంఘాలు బలోపేతంగా ఉన్నప్పు డే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆరోగ్యక రమైన పోటీతత్వంతోసంఘాలు అభివృద్ధి సాధించాలని సూచించారు.

## సాయి కృష్ణ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక



**కాప్రా జనవరి 11 (జనంసాక్షి ) :** కాప్రాసర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ సాయి కృష్ణ కాలనీ నూతన కార్య వర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భూక్యా శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా శంకర్ గౌడ్, కోశాధికారి గా శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులుగా తిరుపతి రెడ్డి, గౌరవ అధ్యక్షులు గా కే మోహన్ రాజు, సంయుక్త కార్యద ర్శిగా హంసరావు, కార్యవర్గ సభ్యులుగా శంకర్ రెడ్డి , నవీన్ కుమార్, ఎస్ మురళి ,పిఎస్ మూర్తి, అగేష్ గౌడ్ ,అశోక్ గౌడ్, వెంకటేష్ తిరుమల, రవికుమార్, జి అభిలాష్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గం మాట్లాడుతూ సాయి కృష్ణ కాలనీ అభివృద్ధికి కాలనీవాసుల సహకారంతో ముందుకెళ్తామని అన్నారు. అంతేగాక కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజాప్రతి నిధులతో పాటు అధికారుల సహాయంతో సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తామని నూత నంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు.

## యువతలో ప్రతిభను వెలికితీయడానికే ఆటల పోటీలు

### ఎఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సిహా యాదవ్



**శామీర్ పేట్, జనవరి 11(జనంసాక్షి):** యువత చెడు వ్యసనాల బారిన పడ కుండా క్రీడల్లో రాణించాలని మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్ అన్నారు. అదివారం మూడుచింతలపల్లి మున్సివల్ లోని మిని స్టేడియంలో మాజి ఉపసర్పంచ్ వంగ వెంకట రమణరెడ్డి క్రికెట్ కిట్, వాలీబాల్, ఫుట్ బాల్, క్యారమ్స్, చెస్ ఆటలకు సంబందించిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదిగా విచ్చేసిన బొమ్మలపల్లి నర్సిహాయాదవ్ మాట్లాడుతూ.. యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి క్రీడలు దోహద పడతాయని చెప్పారు. యువత కోసం క్రీడలు నిర్వహిస్తున్న మాజీ ఉప సర్పంచ్ వెంకటరమణ రెడ్డిని అభి నందించారు. యువకులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ ఉత్తమ ప్రతిభ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, మాజి ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, మాజి వార్డు సభ్యులు రాజేంద్ర ప్రసాద్ గౌడ్, నాయకులు బస్వారెడ్డి, శశిధర్ రెడ్డి, బాలకృష్ణ, రాము, యాదగిరి, ప్రతాప్ రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా చర్యలు

### కొత్తపేట సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్

**కేశంపేట, జనవరి 11 (జనంసాక్షి) :** మండలం కొత్తపేట గ్రామంలో నీటి కొరత లేకుండా చూస్తామని గ్రామ సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్ అన్నారు. గ్రామంలోని 11వ వార్డులో నీటి సమస్య ఉండటంతో వార్డు సభ్యులు యాదయ్య విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సర్పంచ్ వార్డులో నూతన బోరు మోటార్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హైమావతి జగదీశ్వర్ మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను వార్డు సభ్యులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని సర్పంచ్ అన్నారు.

## ధర్మన్నగూడ గ్రామ అభివృద్ధికి నిరంతర కృషి

**సర్పంచ్ పండుగ పద్మావతి**

**2.5 లక్షల నిధులతో బోర్ వెల్ పనులు ప్రారంభం**



**యాచారం, జనవరి 11(జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని ధర్మన్నగూడలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం దగ్గర రూ. 2.5 లక్షల నిధులతో నూతన బోర్ వెల్ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పండుగ పద్మావతి బాలరాజ్, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ నీటి అవసరాల నిమిత్తం ఈ పనిని చేపట్టినట్లు తెలిపారు. ఎక్కడ సమస్య తలెత్తిన తన దృష్టికి తేవాలని గ్రామ ప్రజలను కోరారు. ధర్మన్నగూడను మండలంలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌర నాగరాజు, వార్డు సభ్యులు బొల్లంపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్షులుగా దయ్యాల మహేష్ ఎన్నిక

**శాలువాతో సత్కరించి అభినందించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**



**బోడుప్పల (జనంసాక్షి):** బోడుప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్ష ఎలక్షన్లు 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జెన్న రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అధ్యక్షులుగా ముగ్గురు పోటీ పడగా దయ్యాల మహేష్ ను దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 కాలనీవాసులందరూ దయ్యాల మహేష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దయ్యాల మహేష్ మాట్లాడుతూ నన్ను నమ్మి కాలనీవాసులు ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. నన్ను నమ్మి గెలిపించిన ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ నువ్వు కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అజయ్ మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే అధికారులతో సంప్రదించి మీ సమస్యలను పరిష్కారం అయ్యే దిశగా పనిచేస్తానని, కాలనీ వాసులు అందరూ కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు ధర్మయ్య, తొంట నరసమ్మ, మాల్ద కృష్ణ , బండ బీరయ్య, జోగు మల్లయ్య ,సిద్ధిలింగం, బొమ్మరి మధు, బండ సైదులు, జోగు సుధాకర్, స్థానిక శశి, నకిర్త సోమయ్య, దేవరాజు, అంజయ్య, నత్తి నరసింహ, శ్రీశైలం , బడికే రవి, జోగు భాస్కర్ , , చిర్రకుమార్ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామదేవతలకు బోనాలు సమర్పణం



**మర్పల్లి జనవరి 11 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని కుడుగుంట గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ భారతమ్మ శంకరయ్య, ఉప సర్పంచ్ శేఖర్ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాలకు తీశారు. ఈ సందర్భంగా ఉదయం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహి ంచి అభిషేకాలు చేశారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహి ళలు బోనం తీసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పు చప్పుళ్ళు పోతు రాజు విన్యాసాలతో ఊరేగించి, గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. మా గ్రామాన్ని చల్లగా చూడు తల్లి అని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ప్రవీణ్, మాజీ ఉప సర్పంచ్ అంజయ్య, ప్రకాష్, నాగేష్, గోపాల్, వీరేశం, సయ్యద్, కిషోర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగువారి సాంప్రదాయ ప్రతీక సంక్రాంతి పండుగ

**ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్**



**శేరిలింగంపల్లి, జనవరి 11(జనంసాక్షి) :** రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రత్యేకించి మహిళల ఔన్నత్యాన్ని చాటే తెలుగువారి పండుగగా సంక్రాంతి నిలుస్తుందని, అందుకే తాము ప్రతి సంక్రాంతి పండుగకు సాంప్రదాయ కల ఉట్టిపడేలా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం శేరీలింగంపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ శేరిలింగంపల్లి జంటసర్కిళ్ళ పరిధిలోని 35 కాలనీలలో నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలలో భాగంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ప్రతినిధులు ఉమ్మడిగా పోటీలను నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఆయా కాలనీలో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ తృతీయ , ఐదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తూ గత కొన్నేళ్లుగా సంక్రాంతి పండుగ సాంప్రదాయాన్ని, మహిళల ఔన్నత్యాన్ని ప్రతిబింబించేలా తాము వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతియేటా సంక్రాంతి పర్వదినానికి శేరిలింగంపల్లిలో ముత్యాల ముగ్గుల పోటీలలో భాగంగా ఆదర్శ్ నగర్ కాలనీ రోడ్డు నెంబర్ 2 లో, బాలాజీ నగర్ శారద హైస్కూల్ ఆవరణలో మహిళలకు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో విజేతలకు వారు బహుమతులను అందజేయడం జరిగింది. ఆరోగ్యాన్ని, పారిశుధ్యాన్ని, విజ్ఞానాన్ని మేళవించే సనాతన సాంప్రదాయమే ఇంటి ముందు ముగ్గులు వేయడం అని అన్నారు. ముగ్గులు అనేక రకాలని, ప్రతిరోజు ఇంటి పరిసరాలను పరిశుభ్ర పరిచి, గోమయంతో కళ్ళాపి చల్లి, బియ్యపు పిండితో రకరకాల రంగవల్లులను కళాత్మకంగా మహిళలు తీర్చిదిద్దడం గొప్ప సంస్కృతి అన్నారు. ధనుర్మాసంలో ముగ్గులలోని బియ్యపు పిండిని తినేందుకు చీమలు చేరి క్రిమి కీటకాలను లోపలికి రాకుండా కాపాడతాయని, గోమయం వలనకూడా విషపూరితమైన కీటకాలు ఇంటి పరిసరాలలోకి రాకుండా ఉండే అవకాశం ఉందన్నారు. వాకిళ్లలో నిత్యం వేసే రంగవల్లులతో పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలకు జరిగే వ్యాయామం వలన అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నివేదికలు తెలుపుతున్నాయని వారన్నారు. పట్టణీకరణ నేపథ్యంలో అపార్ట్ మెంట్ కల్చర్ బాగా పెరిగిన తరువాత మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతున్న ప్రస్తుత తరుణంలో మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరానికి అందించడానికి మరియు మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నామని వారన్నారు. కాగా ఆదర్శ్ నగర్ లో, శారదా హైస్కూల్లో నిర్వహించిన ముగ్గుల పోటీలలో 25 మంది చొప్పున మహిళలు పాల్గొనడం జరిగిందని వారు వివరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మహిళా నాయకురాళ్లు రాణి, వరలక్ష్మి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 149వ జ్ఞానమాల



**హైదరాబాద్ సిటీ, జనవరి 11 (జనంసాక్షి):** డా బిఆర్ అంబేద్కర్ మిషన్ వారు లోత్‌కుంట ఎక్స్-రోడ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 149వ వారపు జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి రాచకొండకు చెందిన అంబేద్కరైట్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మురళీధర్ కటకం (రిటైర్డ్) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం బొల్లారం లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యోజన సంఘం ఆవరణలో లోతుకుంటా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మిషన్ 50 మందికి పైగా కార్యవర్గ సభ్యులతో మొదటి కార్యనిర్వాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. విద్యావంతులైన యువతను ప్రోత్సహించడానికి మరియు అన్ని రకాల పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి ట్యూటర్‌తో కూడిన కంప్యూటర్ సెంటర్ మరియు లైబ్రరీని ప్రారంభించాలని, అలాగే షెడ్యూల్డ్ కులాల వారి విద్యా విధానాలను తెలుసుకోవడానికి మరియు చదువు మానేసిన వారికి తగిన ఉద్యోగాలు పొందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలను సందర్శించాలని తీర్మానించారు. జనవరి 18 న కంటోన్మెంట్ సికింద్రాబాద్ సీఈఓ మరియు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆహ్వానించడం ద్వారా 150వ వారపు జ్ఞాన మాల వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మిషన్ సభ్యులు అనంతరాజ్, సిఎల్ యాదగిరి, రమేష్ కమల, పురం కన్నయ్య, సతీష్, శివశంకర్, కెజి రవి, డా ఉదయ్ కుమార్, జి నవీన్ కుమార్, పిడి సాగర్, ఎస్ పిడి సాగర్, ఎస్ ఎన్ చార్లెన్ రాజ్, బి వినోద్ , ఎస్ సువర్ణ, శివ్ శంకర్, సి సురేష్, అశోక్, బి శ్రీనివాస్, బి నర్సింగ్, సాయి కుమార్ గైక్వాడ్, డా నవీన్ రాజ్, వేణు గోపాల్, శ్రీనివాస్, వినోద్, శ్రీనివాస్ రోవా, ఎల్ మహేందర్, కె ఎం శంకర్ నగర్,అన్ మహేందర్, జి వినోద సురేశ్, జి వినోద సురేశ్, యాదగిరి, సతీష్ బాబు, నవీన్ ప్రసాద్, డా మురళి పాల్గొన్నారు.

## భారతీయ సంప్రదాయాలు సంస్కృతి పరిరక్షణలో మహిళల పాత్ర కీలకం

- తాండూరులో సంక్రాంతి సంబరాలు
- ముగ్గుల పోటీలకు విశేష స్పందన
- ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ రెడ్డి



**తాండూరు జనవరి 11(జనంసాక్షి):** భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణలో మహిళల పాత్ర కీలకమని ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని నేతాజీ గురుకుల్ పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సరళ రెడ్డి సన్నిహిత మిత్రులు,ఆత్మీయ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి, పాల్గొన్న వారికి అభినందనలు తెలిపారు. పోటీల్లో మహిళలు,యువతకు తమ ప్రతిభను ప్రతిబింబించే అద్భుతమైన ముగ్గు డిజైన్లతో అందరినీ ఆకట్టుకున్నారు. ఉత్తమ డిజైన్, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బహుమతులను ఆర్బిఓఎల్ కంపెనీ అందించారు. సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందిస్తున్న ఆర్బిఓఎల్ సంస్థకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బుయ్యని సరళ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ సంప్రదా యాలు, సంస్కృతి పరిరక్షణలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.



## బోడుప్పల్ ప్రాంతాల్లోని శ్రీ చైతన్య పాఠశాలల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు






**బోడుప్పల్ (జనంసాక్షి):** ఉప్పల్ డిపో , బోడుప్పల్ సమీపంలో ఉన్న శ్రీ చైతన్య ఈ-టెక్నో స్కూల్, శ్రీ చైతన్య ఒలింపియాడ్ స్కూల్ మరియు శ్రీ చైతన్య ప్రైమ్ స్కూల్ ప్రాంగణాల్లో సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి, డైరెక్టర్ సామ సాయి అభిషేక్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సామ శోభా రాణి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు రంగురంగుల సంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి ప్రత్యేకతను ప్రతిబింబించారు. పాఠశాల ప్రాంగణాన్ని విద్యార్థులు ,ఉపాధ్యాయులు కలిసి రూపొందించిన వివిధ రంగుల ముగ్గులు (రంగవల్లులు), పుష్పాల అలంకరణలు, గ్రామీణ వాతావరణాన్ని తలపించే అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత, రైతుల కృషి విలువ, ప్రకృతి పట్ల కృతజ్ఞత, భారతీయ సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు , విద్యార్థుల సమన్వయంతో ఈ వేడుకలు విజయవంతంగా ముగిసి నట్లు యాజమాన్యం అభినందించింది. ఆనందం, ఐక్యత సంస్కృతిపై గౌరవాన్ని ప్రతిబింబిస్తూ సంక్రాంతి వేడుకలు సంతోషకరంగా ముగిశాయి పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

- వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు
- గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేత
- వీరశైవ సమాజం అధ్యక్షులు ఆర్ బస్వరాజ్



**తాండూరు జనవరి 11(జనంసాక్షి):** సంస్కృతి సంబరాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని వీరశైవ సమాజం అధ్యక్షులు ఆర్ బస్వరాజ్ పేర్కొన్నారు.ఆదివారం పట్టణ సమీపంలో ని బసవేశ్వర నగర్, వీరశైవ కళ్యాణ మంటపంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో సుమారు 45వరకు మహిళలు పోటిలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాని వీరశైవ సమాజం అధ్యక్షులు ఆర్ బస్వరాజ్ ముఖ్య అతథిగా హాజరయ్యారు.సినియల్ జూనియర్ విభాగంలో గెలు పోందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ,తృతియ బహుమతులు అందజేశారు.సినియర్ మహిళా విభాగంలో ప్రథమ బహుమతి శ్రీలత 5వేలు.ద్వితీయ బహుమతి నిఖిత 3వేలు.తృతియ బహుమతి హిమజ 2 వేల నగదు బహుమతులు అందజేశారు. అదేవిధంగా జూనియర్ మహిళా విభాగంలో ప్రథమ బహుమతి నవ్యశ్రీ 3 వేలు ,ద్వితీయ బహుమతి,వర్షిత 2వేలు ,మూడవ బహుమతి వేయి నగదు రక్షితకుఅందజేశారు. అదేవిధంగా ముగ్గుల పోటిలో పాల్గొన్న ప్రతి మహిళా మనులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వీరశైవ సమాజం అధ్యక్షులు సభ్యులు మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతి పండుగను అత్యంత వైభవంగా జరుపుకోవాలి అన్నారు.పండుగలలో ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని తెలిపారు.సూర్యుడు ఒక్కో నెలలో ఒక్కో రాశిలోకి ప్రవేశిస్తాడని, అలా ప్రవేశించడాన్ని 'సంక్రమణం' అంటారని పేర్కొన్నారు. అలా సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే మకర సంక్రమణం రోజును మాత్రమే మనం సంక్రాంతి పండుగగా జరుపుకుం టామన్నారు.మహిళలు వేకువనే లేచి వాకిళ్ళు శుభ్రం చేసి పేడతో కళ్ళాపి చల్లి అందమైన ముగ్గులు వస్తారని, ఆవు పేడతో గొబ్బిళ్ళను తయారు చేసి, ఆ గొబ్బిళ్ళను బంతిపూల లాంటి పువ్వులతో అలంకరించి ముగ్గుల మధ్య ఉంచుతారని గుర్తు చేశారు. ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు గౌరవ అద్యక్షులు వాళి శాంతుకుమార్, సడ్గి బద్రన్న ,కార్యదర్శి లింగదల్లి రవికుమార్, సహాయకార్యదర్శి ఆబులం సంపత్ ,కోషాదికారి వాలి శ్రావణ్ కుమార్ ,నిర్ని చంద్రశేఖర్, గంగ శ్రావణ్ ,తంబాకు చంద్రశేఖర్, పరమేశ్వర్ ,గౌరిశంకర్ ,శెట్టి బాప్కర్ ,గాజుల శాంతుకుమార్ ,ఘనపూర్ శంకర్ ,పటేల్ శ్రీశైలం , వీరశైవ యువదళ్,వీరశైవ అక్కమహాదేవి మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ మల్లమ్మ కోల్లి విజయలక్ష్మీ ,జోల్లు రోహిణి ,కోర్ వార్ అంజలి ,ఆంజలి ,వాలిప్రభావతి ,మాజీ కౌన్సిలర్ బంటారం లావణ్య ,భారతి,రాణి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శరీర దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుంది

### రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్




**రాజేంద్రనగర్, జనవరి 11(జనంసాక్షి):** క్రీడలు శరీరధారుఢ్యం పెం పొందించడమే కాకుండా మానసిక ఒత్తిడిని దూరం చేసి ప్రశాంత తను కలిగిస్తాయని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం రాజేంద్రనగర్‌లో బీజేపీ రాజేంద్రనగర్ యువమోర్చ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను జనవరి 10, 11 తేదీల్లో నిర్వహించగా, రాజేంద్ర నగర్ డివిజన్ నుంచి మొత్తం 15 టీములు పాల్గొన్నాయి. ముగింపు కార్యక్రమంలో పతంగి రాజ్ భూపాల్ గౌడ్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ క్రీడలు యువతను చెడు అలవాట్ల నుంచి దూరం చేసి, ఆరోగ్యవంతమైన సమాజానిర్మానంతో పాటు జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇందులో రాజేంద్రనగర్ పాపియన్ టీం విజేతగా, బుద్వేల్ సీనియర్ టీం రన్నర్స్‌గా నిలిచాయి.వ్యక్తిగత బహుమతుల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వంశీ చారి, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ సృజన్, బెస్ట్ బౌలర్ గా హేమంత్, బెస్ట్ బ్యాట్స్‌మన్ గా విద్యా ధర్, బెస్ట్ ఎమర్జింగ్ టీం గా వెంకటేశ్వరా యూత్ అసోసియేషన్గా ఎంపికయ్యాయి. ఈ కార్యక్రమానికి గోల్కొండ ,గోషామహల్ జిల్లా ఇంచార్జి వై. శ్రీధర్, జి. బాబురావు, పవన్ రాజ్, వై. గోపాల్, దయాకర్, ఎస్. పెంటయ్య, యాదయ్య, కిరణ్, సతీష్, రాజు, సంతోష్, ప్రసాద్, మహేందర్, అరుణ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల సంఘం

## అధ్యక్షుడిగా మోహనా చారి

### తనను అభినందించిన పార్టీ నాయకులు



**జిల్లెడ్ చౌదరిగూడ (జనంసాక్షి):** మండల్ సర్పంచ్ సంఘం అధ్యక్షుడిగా మోహనా చారిని ఎంపిక చేశారు. జిల్లేడు చౌదరి గూడ మండల పరిధి పద్మారం గ్రామ సర్పంచ్ గా మోహనా చారి గెలుపొందారు తను బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలతో మనుగడ కొనసాగిస్తూ ముందు కెళ్తానని పేర్కొన్నారు. మండల బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకున్నందుకు ప్రత్యేక అభినందనలు అని తెలిపారు. అదేవిధంగా మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాపైపెట్టిన బాధ్యత చేసిచూపెడతానని పేర్కొన్నారు.సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మోహనా చారి.

## రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 24వ వార్డు నుండే పోటీ చేస్తా

- ప్రజలకు సేవ చేసేందుకు ఒక్క అవకాశం కల్పించండి
- వీరశైవ సమాజం కోషాదికారి వాలి శ్రావణ్ కుమార్



**తాండూరు జనవరి 11(జనంసాక్షి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 24వ వార్డు నుండే తప్పకుండా పోటీ చేస్తానని వీరశైవ సమాజం కోషాదికారి వాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.తనకు కూడా వార్డు ప్రజల సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజల ఆధారాభిమానాలు సంపూర్ణంగా ఉన్నాయని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు సన్నిహితంగా ఉండి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించి వార్డు అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. తమ వార్డు ప్రజల యోగ క్షేమాలే తమ ముఖ్యమన్నారు. ప్రతిరోజు వార్డులో తిరిగి సమస్యలు ఎక్కడున్నాయో గుర్తించి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.24వార్డు బిసి రిజర్వేషన్ వస్తేనే పోటిలో ఉంటానని తెల్చిచెప్పారు.వీరశైవ సమాజం సభ్యుల సహాయం తో ముందుకు వేలతానన్నారు. తప్పక మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## మంత్రులపై తప్పుడు ప్రచారాలు సరికాదు

### మీడియా సమావేశంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**వికారాబాద్ జనవరి 11, (జనంసాక్షి):** అవినీతి రహితంగా తెలంగాణలో అభివృద్ధి పదంలో ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వంపై కావాలనే కొందరు పనికట్టుకొని దుష్ప్రచారాలు చేయడం సరికాదని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు, ఆదివారం నాడు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రులైన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై ఓ మీడియా ఛానల్ లో ఓ ఐఏఎస్ ఆఫీసర్ ను ట్యాగ్ చేస్తూ చేసిన ఆరోపణలు అవాస్తవమని, సుదీర్ఘ కాలం పాటు రాజకీయాలలో ప్రజా క్షేత్రంలో గెలుస్తూ అపారమైన అనుభవం గల వ్యక్తిపై తప్పుడు ఆరోపణలు చేయడం ఆ ఛానెల్ కే సిగ్గుచేటు అని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాద్యంలో సమన్వయంతో రాష్ట్ర క్యాబినెట్ పనిచేయడం మంచి మంచి నిర్ణయాలతో ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లడాన్ని తట్టుకోలేని కొందరి నాయకులు కొన్ని ఆంధ్ర ఛానల్ సంస్థలతో కుమ్మక్కై తప్పుడు ప్రచారాలు చేయడం తగదన్నారు, గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పైన కూడా ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేశారని, ఉన్నత స్థాయిలో ఉన్న ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్ పార్టీ నాయకులను టార్గెట్ చేస్తూ వ్యక్తిగత జీవితాలను నాశనం చేసే విధంగా నిరాధారణమైన ఆరోపణలు చేస్తూ తెలంగాణ సమాజానికి తప్పుడు సందేశాన్ని ఇవ్వద్దని, ఇకపై అలాంటి సంఘటనలు పునారావృతమైతే కఠిన చర్యలు తప్పవన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారాసింగ్, రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా మల్లన్న బ్రహ్మోత్సవం

## పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రముఖులు





**మొయినాబాద్, జనవరి11, (జనంసాక్షి):** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలు కూరు బ్రహ్మరంభ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. స్వామి వారి కళ్యాణోత్సవం, బోనాల ఊరేగింపు కన్నుల పండుగగా నిర్వహించారు. చిలుకూరుతో పాటు వరిసర గ్రామాల భక్తులు, జంట నగరాలతో పాటు ఆయా జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

**కిటకిటలాడిన ఆ లయ వరిసరాలు**

డోల్ దెబ్బలు తాళాల చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో చిలుకూరు మల్లన్న బోనాల ఊరేగింపు అంగరంగవైభవంగా నిర్వహించారు. మున్సి పల్ పరిధిలోని చిలుకూరు సురకంటి బ్రహ్మరాంభ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సాల్లో భాగంగా ఉదయం ధ్వజారోహణం, బ్రహ్మరాంభ మల్లికార్జున స్వామి వారికి అభిషేకం, పుననిర్మాణం చెపట్టిన ఎల్లమ్మ బోనాలు, ఊరేగింపు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణోత్సవం సాయంత్రం బోనాల ఊరేగింపు కొనసాగింది. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కన్నుల పండుగగా కళ్యాణోత్సవం. మల్లన్న స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. ఆలయం పక్కనే కళ్యాణ మండపంలో స్వామి వారు అమ్మవారు దేవత మూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ సంగేరి మల్లేష్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలు, ప్రాంతాలకు చెందిన దంపతులు చేతుల మీదుగా సిధపండితుల మంత్రోచరణల మధ్య కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం శివసత్తుల ఆటలు, పోతురాజుల విన్యాసాలతో బోనాల ఊరేగింపు ఘనంగా సాగింది. శివసత్తులు అగ్నిగుండాలు తొక్కగా ఓగ్గు హుక్కు గోలుసు తిప్పారు. ఈ పూజల్లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పల్లగోల్ల మల్లేష్ యాదవ్, బీజెపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ నగర్ ప్రభాకర్ రెడ్డి, అంజన్ కుమార్ గౌడ్, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్, శ్రీరాములుముదిరాజ్, వివిధ గ్రామాల సర్పంచ్లు, మాజీ నర్సంచ్లు, మాజీ ఎంపీటీసీలు తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న వారందరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ చైర్మన్ సంగేరి మల్లేష్ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు. అదే విధంగా మెయినాబాద్ పోలీసులు సీఐ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్బందులు కలగకుండా వాహనాల క్రమశిక్షణలో భాగంగా ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు నిర్వహించారు. దీంతో మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకానే లేనిపోని ఆరోపణలు



- మంత్రులపై లేనిపోని అబండాలు తగదు
- కాంగ్రెస్ పాలన పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి
- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు జనవరి 11(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే లేనిపోని ఆరోపణ చేస్తున్నారని ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి ఘాటుగా స్పందించారు.ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షులు ధారాసింగ్ ,మహిపాల్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొన్ని ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్స్ ఎవిధంగా తప్పు పట్టించారో అదేతరహాలో మా ప్రభుత్వంపై మంత్రులపై తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని సూచించారు. కల్పితమైన వార్తలను రాసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు.అభివృద్ధిని చూసి ఓర్వలే కానే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. లేనిపోని ఆరోపణలు చేస్తే తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. అభివృద్ధి కార్యక్రమాలపై తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. లేదంటే తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు.

# ఘనంగా ఆర్ వి ఫౌండేషన్ సంక్రాంతి ముగ్గుల పోటీలు








- ముఖ్య అతిథులుగా పాల్గొన్న వజ్రెష్ యాదవ్, తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు
- విజేతలకు జ్ఞాపికలతో, నగదు పురస్కారం అందించిన తుంగతుర్తి రవి

**బోడుప్పల్- (జనంసాక్షి):** గ్రేటర్ హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్లలో ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, బుక్య సుమన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, బండి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని, సంక్రాంతి పర్వదినాన్ని ప్రతిబింబించే విధంగా, కాంగ్రెస్ పార్టీ యొక్క సంక్షేమ పథకాలను వివరిస్తూ మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగ 2 రోజులు ముందుగానే వచ్చిందా! అనే అంతలా గొబ్బెమ్మలతో నిండిన రంగవల్లులు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు, మన సంస్కృతిని కాపాడుతూ, సమాజంలో ఐక్యతను, మహిళల సృజనాత్మకతకు ముగ్గుల పోటీలు వేదికగా నిలుస్తాయని, ఆర్ వి ఫౌండేషన్ ద్వారా తుంగతుర్తి రవి చలివేంద్రాల ఏర్పాటు, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాల వంటి సేవా కార్యక్రమాలతో పాటు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో సుమారు 300 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఆకర్షణీయంగా, సృజనాత్మకంగా ముగ్గులు వేసిన వారికి యామిని ప్రథమ బహుమతి 12000 విష్ణుపురి కాలనీ,మౌనిక ద్వితీయ బహుమతి 6000, సబిత తృతీయ బహుమతి 3000, జ్ఞాపికలతో పాటు నగదు బహుమతిని కూడా అందించారు. అదేవిధంగా పోటీలలో పాల్గొన్న మహిళలు అందరిని సన్మానించి జ్ఞాపికలను మరియు మలబార్ గోల్డ్ ఢడైమండ్స్ వారు కూడా ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యక్రమం విజయవంతం కావడంలో కృషిచేసిన పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జంగాచారి,సురేందర్ రెడ్డి,బండి శ్రీరాములు, రమేష్,నగేష్,చంద్రిక పవన్ గౌడ్, మజర్,కాటపాక కుమార్,సునీల్, సవిత,రవళి,ఉమేష్, వెంకటేశ్ గౌడ్,శరత్ గౌడ్,మహిళా నాయకులు అరుణ, అంజమ్మ వివిధ కాలనీల అధ్యక్షులు, కాలనీల ప్రజలు, యువత పాల్గొన్నారు.

# అమ్దాపుర్‌లో ఘనంగా మల్లన్న బోనాలు



**మొయినాబాద్, జనవరి11, (జనంసాక్షి):** అమ్దాపుర్ గ్రామంలో ఘనం గా మల్లన్న బోనాల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి బోనాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో కాంగ్రెస్‌లోకి మాజీ ఎంపీటీసీ సుమలత జైపాల్ రెడ్డి



**మొయినాబాద్, జనవరి11, (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన, సంక్షేమ పథకాల అమలు నచ్చి బీఆర్ఎస్ పార్టీ పెద్ద మంగళవారం గ్రామ మాజీ ఎంపీటీసీ పాటి సుమలత జైపాల్ రెడ్డి, పాటి సుధాకర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథలయ చైర్మన్ ఎల్లుగంటి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, మొయినాబాద్ మండల పీఏసీఎస్ చైర్మన్ మందాడి చంద్రారెడ్డి, పెద్ద మంగళారం మాజీ సర్పంచ్ చేగురి రామకృష్ణ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి చంద్రారెడ్డి, మందాడి రాఘవరెడ్డి, హిమాయత్ నగర్ మాజీ సర్పంచ్ పల్లగొల్ల నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి, అశోక్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పట్నం రాంరెడ్డి, రేణుట్ల రాజు గౌడ్, పాల్గొన్నారు.

# కన్న కొడుకే తల్లికి కాలయముడు

## భూమి వివాదంలో తల్లి హత్య

**చేవెళ్ల, జనవరి 11 (జనంసాక్షి):** కన్న కొడుకె తల్లికి కాల యముడు అయ్యాడు, భూమి వివాదంలో తల్లి హత్య చేసిన సంఘటన చేవెళ్ల మడలం పరిధిలోని దెవరంపల్లిలో గ్రామంలో రెండు నెలల క్రితం చోటుచేసుకుంది. వారసత్వంగా వచ్చిన భూమిని అక్కకు రిజిస్ట్రేషన్ చేసినందన తల్లిని హత్య చేసి వ్యక్తిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. గత సంవత్సరం నవంబర్ 22వ తేదిన చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామంలో సుమతమ్మ ఇంట్లో అనుమానస్పం దగా మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా కొడుకే హత్య చేసినట్లు తెలడంతో ఆదివారం అతడిని అదుపులోకి తీసుకొని రిమాండు కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామానికి చెందిన సుమతమ్మ (66) రాంరెడ్డిలకు కూతురు రూప కొడుకు కొడుకు రాఘవేందర్ రెడ్డి ఉన్నారు. పెళ్లి జరిగిన కొద్ది రోజులకే కూతురు భర్త చనిపోవడంతో తండ్రి రెండు ఎకరాల భూమిని ఇస్తానని హామి ఇచ్చాడు. కొన్ని సంవత్సరాల క్రితం రాంరెడ్డి చనిపోవడంతో వారసత్వంగా వచ్చిన భూమిని భార్య పేరు మీద మూడు ఎకరాలు, మిగత భూమి కొడుకు పేరుమీద మోటేషన్ చేసుకున్నారు. కొడుకు వివాహం జరిగిన తర్వాత ఇంట్లో గొడవులు జరగడంతో మూడు సంవత్సరాల క్రితం తండ్రి ఇచ్చిన హామీ మేరకు కూతరుకు తల్లి పేరు మీద ఉన్నదానిలో 1.20 ఎకరాల భూమి చేసింది. మిగిలిన భూమి కూడ చేయమని తమ్ముడితో గొడవ పడడంతో గ్రామంలో పంచాయతీ పెట్టారు. ఇచ్చిన హామీ మేరకు అర ఎకరం భూమి చేసి ఇవ్వాలని గ్రామ పెద్దలు చెప్పారు.



అప్పటి నుంచి అక్క తల్లి ఒకటిగా ఉండటంతో రాఘవేందర్ గ్రామంలో ఉండకుండా నగరగూడ చౌరస్తాలో అద్దెకు ఉంటు గ్రామంలో వ్యవసాయం చేస్తున్నాడు. ఆరు నెలల క్రితం కొడుకుకు తెలియకుండా తన పేరు మీద ఉన్న మొత్తం భూమి కూతురుకు రిజిస్ట్రేషన్ చేసింది. బయటకు మాత్రం తనకు ఇవ్వాల్సిన భూమి ప్లాట్ ఇవ్వాలని తమ్ముడితో అక్క గొడవ పడేది. కొన్ని రోజులకు తల్లి పేరు మీద ఉన్న భూమి అక్కకు చేసిన విషయం తమ్ముడికి తెలియడంతో ఆవేశంతో తల్లికి దూరంగా ఉంటున్నాడు. రాఘవేందర్ నవంబర్ 21వ తేదిన గ్రామంలోని ఇంటికి వెళ్లాడు. భూమి విషయంలో తల్లితో గొడవ పడ్డాడు. మాట మాట పేరిగి ఆవేశంతో తల్లిని గొంతు పిసికి గొడకు నూకడంతో తలకు గాయాలై మృతి చెందింది. భయపడి ఏమి తెలియనట్లుగా నగరగూడకు వెళ్లి పడుకు న్నాడు. 22వ తేదిన ఉదయం పొలం పనుల కోసం గ్రామానికి వచ్చి తాడిపత్రుల కోసం అంటు ఇంటికి వచ్చాడు. ఏమీ తెలియనటు1 తల్లి అనుమానస్పందంగా మృతి చెందినట్లు మేనమామ అంజిరెడ్డికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు.

పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలంకు వెళ్లి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. కొడుకు ఫోన్ ట్యాప్ చేయగా అతడే హత్య చేసినట్లు తెలింది. ఆదివారం రాఘవేందర్ రెడ్డనీ ఆదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# అమ్మవారి ఆశీర్వాదమే భక్తుల ఆరోగ్యం

**తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్, మాజీ హెూంమంత్రి సబితా ఇంద్రారెడ్డి**



**మొయినాబాద్,జనవరి 11, (జనంసాక్షి):** బోనాల సంబరాలను భక్తులు ఆరోగ్యంగా ఉంటూ సుఖసంతోషాలతో ఆర్థిక సంవద పెంపొందించుకోవాలని అమ్మవారిని మొక్కుకుంటారని, తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్, మాజీ హెూంమంత్రి సబితా ఇంద్రా ఒడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యలు అన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి మూడు రోజుల పాటు జరువుకునే బోనాల ఉత్సవలను రెండవ రోజు గ్రామంలోని దేవాలయంలో అమ్మవారికి బోనాల నైవేధ్యాన్ని భక్తులు తొట్టెల ఊరేగింపులు ఘనంగా నిర్వహిం చారు. ఈ పూజల్లో మంత్రి వివేక్ తోపాటు మాజీ హెూంమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యతో పాటు అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్, మాజీ ఎంపీటీసీ కొత్త మాణిక్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంగలి మంగరాములు, నాయకులు డాక్టర్ నర్సింహ్మారెడ్డి, కొత్త నర్సింహ్మారెడ్డి, చెన్నారెడ్డి, రాజిరెడ్డి, అద్వానీలతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ మాడి రాంరెడ్డి, కొండల్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దేవాలయంలో మాజీ హెూం మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిమ్మకాయల మాలతో అమ్మావారికి పూజలు చేశారు. దీంతో ఆలయం బయట భక్తులు సబితారెడ్డి రావడంతో సందడి చేశారు. ఫోటోలకు ఫోజులు ఇస్తు సబితారెడ్డిని అందరూ ఆప్యాయంగా పలకరిస్తూ.. సమస్కరించారు. ఈ పూజల్లో అజీజ్ నగర్ గ్రామస్తులు, వివిధ గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**హాజరైన ఎమ్మెల్యే మల్లారెడ్డి,మంద సంజీవ రెడ్డి**



**బోడుప్పల్ జనవరి 11 (జనంసాక్షి):** బోడుప్పల్ సర్కిల్ సంక్రాంతి సంబరాలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, యూత్ నాయకులు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చామకూర మల్లారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 200కు పైగా ముగ్గులకు బాక్సులు ఏర్పరిచామని కానీ దాదాపు 600 కు పైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఎంతో అద్భుతమైన రంగవల్లులను వేసి ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు మల్లారెడ్డి చేతుల మీదుగా పొందారని తెలిపారు. ఈ ముగ్గుల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన బోడుప్పల్ మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు వేసిన ముగ్గులను చామకూర మల్లారెడ్డి సంజీవరెడ్డి టీం, వీక్షించారు. ప్రతి ఒక్కరూ ఎంతో అద్భుతంగా రంగవల్లులు నేలపై పరిచి, విభిన్న రకాలుగా ముగ్గులను వేయడం, కేసీఆర్ ఏర్పాటు చేసిన పథకాలను, కెసిఆర్ ముఖచిత్రాలను ఆ ముగ్గులలో చూపటం ఎంతో అద్భుతంగా ఉందని, ప్రజలలో కేసీఆర్ పైన అభిమానం ఏమాత్రం తగ్గలేదని, ఆయనపై ఉన్న ప్రేమని రంగవల్లుల రూపకంగా ప్రజలు చూపుతున్నారని అన్నారు. మళ్లీ మన తెలంగాణలో కెసిఆర్ కారు గుర్తు గులాబీ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ , మాజీ కార్పొరేటర్లు, జనరల్ సెక్రెటరీ మీసాల కృష్ణ,కాలనీల ఇన్చార్జులు, సీనియర్ నాయకులు, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు,బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

# చిన్న ఘణపూర్ గ్రామ పంచాయతీకి మహర్దశ...

## ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు






**మెదక్, జనవరి 11 (జనంసాక్షి):**మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘణపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌తో మహర్దశ కనిపిస్తుంది. ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారు. దీంతో ఎన్నో ఏళు ్లగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. గత పది సంవత్సరాలుగా బిఆర్ స్ పార్టీ సర్పంచులు ఉన్న గ్రామపంచాయతీ భవనానికి కనీసం గ్రామ పంచాయతీ కార్యాలయానికి చిన్న ఘణ పూర్ గ్రామపం చాయతీ అని కూడా పేరు కూడా వేయించని దుస్థితి నెలకొంది . నూతనంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన చందాపురం మధుసూదన్ రెడ్డి ఆయన సొంత నిధులతో సుమారు నాలుగు లక్షల నుండి 5 లక్షల వెచ్చించి గ్రామపంచాయతీ కార్యాలయానికి తుదిమెరుగులు దిద్దుతున్నారు . అంతేకాకుండా ఇంకా గ్రామపంచాయతీలో ఫర్నిచర్ , అలాగే గ్రామ పంచాయతీ ముందు స్టైల్స్ బండలు కూడా వెయ్యడం జరుగుతుందని, సర్పంచ్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ ముందు ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాన్ని తీసి పంచాయతీ పక్కన నూతనంగా గద్దె కట్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీని రూపు రేఖలే మారాయి. పంచాయతీ భవనంలో ఇంకా వర్క్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తప్పకుండా ఐదు సంవత్స రాలలో నెరవేరుస్తానని మధుసూదన్ రెడ్డి తెలిపారు. అలాగే చిన్న ఘనాపూర్ గ్రామంలో కోతుల సమస్య ఉందని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ సర్పంచ్ ఎవరైనా సరే గ్రామంలో ఏదైనా సమస్యలు ఉంటే గ్రామ సర్పంచ్ పట్టించుకోవాలని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామంలో మంచినీటి సరఫరా, మోరీలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా, గ్రామంలో ఉన్న సమస్యలను తన దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తానని చిన్న ఘనపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

# స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 292వ అన్నదానం





**హైదరాబాద్ (జనంసాక్షి):** హైదరాబాద్ మహానగరంలో వాహనంలో సంచరిస్తూ రోడ్ల పక్కన ఫుట్ పాత్ మీదనే జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, నిరుపేదలు, సంచారజాతులవారిని గుర్తించి 292వ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆకలితో ఉన్నవారిని గుర్తించి ఒక్కపూటైనా ఆహారం అందించడం ప్రతి ఒక్కరి కనీస సామాజిక బాధ్యత. ఈ అన్నదాన కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు అఖిల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం వైభోగం

**భక్తజన సంద్రోహంతో కిటకిటలాడిన వెల్జాల్ వేదాద్రి ఆలయం**
**స్వామివారి కల్యాణంలో పాల్గొన్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి**
**కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి**





**తలకొండపల్లి జనవరి11(జనంసాక్షి):** వెల్జాల్ వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది.నవ వైకుంఠాన్ని తలపించేలా అద్భుత శిల్పాకల శోభితమై,ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల పర్వంలో వైష్ణవ పాంచరాత్రాగామ శాస్త్రానుసారం నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్త జనం భక్తి పరవశంతో పులకించారు.ఆకాశమంత పందిరి..భూదేవి అంత పీట వేసి..మామిడి తోరణాలు..మేళతాళాలు..ఏకశికర వాసుడు,అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు పాంచ నరసింహుడు వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం కనుల పండవగా జరిగింది.కరతాళ ధ్వనుల మధ్య ముల్లోకాది దేవతలు చూస్తుండగా నరసింహస్వామి వారు లక్ష్మీఅమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు.స్వర్ణ కర్పూర కాంతుల నడుమ వెల్జాల్ వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవ వేడుక అంబరాన్ని తాకింది.స్వామివారు కళ్యాణాన్ని భక్తులు తిలకించి తరించారు.వెల్జాల్ కొండపై స్వామివారి కళ్యాణం జరిగినంత సేపూ కల్యాణ మంటపం,వెల్జాల్ వేదాద్రి క్షేత్రమంతా గోవింద నామస్మరణతో మార్మోగింది.ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్,పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు వీరిని దేవుని వస్త్రంతో సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ..గత సంవత్సరం స్వామివారి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎక్సైజ్,పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇచ్చిన హామీ మేరకు అతి త్వరలో ఆలయ అభివృద్ధికి రూ,3 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయిస్తామని తెలిపారు.ఈ ప్రాంతంలో ఈ వేదాద్రి ఆలయం దినదిన అభివృద్ధి చెందుతూ భక్తుల కొంగుబంగారంగా నిలవాలని కోరుకున్నారు.ఈ ప్రాంతంలో స్వామివారి చల్లని చూపు దయవల్ల పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమమే తమ రాజకీయ లక్ష్యమని స్పష్టం చేశారు.భక్తిశ్రద్ధలతో పాటు ప్రజల పట్ల బాధ్యతను చాటుకుంటూ ప్రజాసేవకై ముందుకు సాగుతామని అన్నారు.ఇంత గొప్ప చారిత్రాత్మక ఆలయాన్ని తన సొంత నిధులు వెచ్చించి నిర్మించిన శ్రీనివాస మూర్తిని అభినందించారు.స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్,ఏఎంసీ చైర్మన్ యాట గీతా నరసింహ,తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూర్ ప్రభాకర్ రెడ్డి,లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు సూదిని రాంరెడ్డి,భగవాన్ రెడ్డి,వెల్జాల్ సర్పంచ్ వానరాశి రాములమ్మ రామలింగం,యువ నాయకులు వానరాశి వెంకటేష్,ఏఎంసి డైరెక్టర్ వెంకట్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు మహిళలు ప్రజలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## పెద్దాపూర్‌లో పిపిఎల్-3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




**వెల్దండ జనవరి 11(జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో పిపిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఉప సర్పంచ్ చెన్నోజు ప్రసాద్ చారి టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, స్నేహపూర్వకంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఎదగాలని అభిప్రాయపడ్డారు. క్రీడలు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయని, క్రీడలతో పోటీతత్వం బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చక్రవర్తి గౌడ్, వార్డ్ సభ్యులు నిరంజన్, తిరుపతి, మమత అనిల్, యువజన సంఘం నాయకులు దుగ్గాపురం యాదయ్య, పోలె రాజేష్, పోలె నరసింహ, ఆర్గనైజర్ ప్రశాంత్, వినయ్, షకీల్, కుమార్, అరుణ్, లోకేష్, మహేష్ గౌతమ్, శ్రీశైలం శివకుమార్, కిరణ్, ప్రకాష్, పవన్, క్రీడాకారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేవేందర్‌నగర్ కాలనీ ఎన్నిక చెల్లదు

### కాలనీ ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్



**బోడుప్పల్-జనంసాక్షి :** ఒక వర్గం తన ఇష్టానుసారం కాలనీ ప్రధాన కార్యదర్శికి ఎలాంటి సమాచారం లేకుండా కాలనీ ఎన్నికలకు వెళ్ళడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఈ ఎన్నిక చెల్లదని దేవేందర్ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్ స్పష్టం చేశారు.బోడుప్పల్ సర్కిల్ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా జరిగిన ఈ ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, సరైన నోటీసులు ఇవ్వకపోవడం వంటి లోపాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలు ప్రజల ప్రజ్ఞాపరమైన ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా మారుతాయని, అందుకే ఈ ఎన్నికలు చట్టబద్ధం కాదని ఆయన నొక్కి చెప్పారు.